## (5) విద్యా ప్రణాళిక (మల్టీపుల్ ఛాయిస్ ప్రశ్నలు)

## TASK-1

### విద్యా ప్రణాళిక విషయ ప్రణాళికల లక్షణాలు వాటి మధ్య మధ్య తేడాలు వివిధ కమిటీల సూచనలు

**1.** ఈ విద్యా ప్రణాళికా నిర్మాణ సూత్రం ఎక్కువగా వ్యక్తిగత ప్రయోగశాల అనుభవాలకు మరియు క్షేత్ర అనుభవాలపై దృష్టి పెడుతుంది.
1. పరిరక్షణా సూత్రం
2. కలిపి ఉండే సూత్రం
3. జీవితకేంద్రీకృత సూత్రం
4. కృత్యకేంద్రీకృత సూత్రం

**2.** "ఒక తరగతిలో బోధించవలసిన ఒక అంశానికి సంబంధించిన కొన్ని భావనలు బోధించిన 2 లేదా 3 నెలలు తరువాత, ముందు భావనలపై పునర్విమర్శ జరిపి మరికొన్ని భావనలు బోధించడం జరుగుతుంది" - ఇది ఈరకమైన కరికులం నిర్వహణ పద్ధతి
1. శీర్షికా పద్ధతి
2. మనోవైజ్ఞానిక పద్ధతి
3. సర్పిల పద్ధతి
4. తార్కిక పద్ధతి

**3.** "శోధన, ప్రదర్శన, సాంగీకరణం, వ్యవస్థీకరణ, వల్లె వేయడం" అనునవి సోపానాలుగా గల నమునా
1. మోరిసన్ నమూనా
2. హెర్బేరియన్ నమూనా
3. ఆర్.సి.ఇ.ఎమ్ . నమూనా
4. బ్లూమ్స్ మూల్యాంకనాధార నమూనా

**4.** క్రింది వానిలో కరికులం నిర్వహణ పద్ధతి కానిది.
1. ఆచరణాత్మక పద్ధతి
2. సర్పిల పద్ధతి
3. ఏకకేంద్ర పద్ధతి
4. శీర్షికా పద్ధతి

**5.** సౌష్ఠవంనకు సంబంధించిన అన్ని భావనలు 6వ తరగతి లోనే పూర్తిగా బోధించునట్లుండే కరికులం నిర్వహణ విధానము
1. ఏకకేంద్ర పద్ధతి
2. శీర్షికా పద్ధతి
3. సర్పిల పద్ధతి
4. తార్కిక, మనోవైజ్ఞానిక పద్ధతి

**6.** క్రింది వానిలో కరికులం నిర్మాణ సూత్రములకు చెందని విలువ
1. క్రమశిక్షణా విలువ సూత్రము
2. సాంస్కృతిక విలువ సూత్రము
3. శిశుకేంద్రీకృత సూత్రము
4. తార్కిక క్రమం సూత్రము

**7.** విద్యార్థులు సాంఘికశాస్త్రంలోని భావనలను అభ్యసించు నపుడు వాటి గురించి ప్రశ్నించుటకు, అన్వేషించుటకు, సృష్టించుటకు చర్చించుటకు మరియు ప్రతిస్పందించుటకు ఈ ఉపగమములో స్థానముంటుంది
1. వాద - సంవాద ఆధార ఉపగమం
2. విచారణాధార ఉపగమం
3. చర్చాధార ఉపగమం
4. నిగమనాధార ఉపగమం

**8.** విద్యా ప్రణాళిక ఉత్పత్తి ధ్యేయం
1. విద్యార్థులలో ప్రవర్తనా మార్పులు ఆశించడం
2. విద్యార్థుల ప్రవర్తనా మార్పులపై వ్యూహాలు రచించడం
3. కొత్త బోధన పద్ధతులను కనిపెట్టడం
4. ప్రభుత్వ భారాన్ని తగ్గించడం

**9.** సంకలనమునకు సంబంధించిన అన్ని భావనలు రెండవ తరగతిలోనే పూర్తిగా బోధింపబడ్డాయి - ఈ కరికులం నిర్వహణ విధానము
1. ఏకకేంద్ర పద్ధతి
2. సర్పిల పద్ధతి
3. శీర్షికా పద్ధతి
4. తార్కిక , మనో వైజ్ఞానిక పద్ధతి

**10.** క్రింది వాటిలో NPE సూచించిన core elements లలో ఒకటి కానిది
1. లైంగిక సమానత్వం
2. పర్యావరణ పరిరక్షణ
3. చిన్న కుటుంబ భావన
4. ఏదికాదు

**11.** సాంఘికశాస్త్ర విషయ వ్యవస్థీకరణకు - సంబంధించి, "వివిధ సామాజిక శాస్త్రాలలోని ముఖ్యమైన విభాగాలను

గుర్తించి వాటిని కలిపి ఒక సమైక్య పాఠ్యక్రమం (Integrated syllabus) గా రూపొందించాలి" అని సూచించినది

1. పది సంవత్సరాల పాఠశాల విద్యాప్రణాళిక - 1975
2. సెకండరీ విద్యా కమీషన్ - 1952
3. కొఠారి కమీషన్ 1964 - 66
4. జాతీయ విద్యావిధానం - 1986

**12. ప్రసరణ వ్యవస్థకు సంబంధించిన అన్ని భావనలు ఒకే యూనిట్లో ఒకే తరగతిలో అమర్చిన ఈ పాఠ్య ప్రణాళికా వ్యవస్థీకరణ పద్ధతి**

1. శీర్షికా ఉపగమము
2. ఏకకేంద్రక ఉపగమము
3. తార్కిక ఉపగమము
4. మనోవైజ్ఞానిక ఉపగమము

**13. 'పాఠ్యాంశము ఒకే యూనిట్' అనే భావనపై ఆధారపడిన పద్ధతి**

1. మనోవైజ్ఞానిక పద్ధతి 2. శీర్షికా పద్ధతి
3. ఏకకేంద్ర పద్ధతి 4. సర్పిల పద్ధతి

**14. 'పాఠశాల ఆవరణలో, తరగతిగదిలో, ప్రయోగశాలలో, ఆటస్థలంలో, ఉపాధ్యాయులతో, ఇతర విద్యార్థులతో ఏర్పడే అనేక రకాలైన సత్సంబంధాలు, అనుభవాల మొత్తం విద్యా ప్రణాళిక అవుతుంది - అని నిర్వచించినవారు**

1. పెస్టాలజీ 2. పి.శామ్యూల్
3. కన్నింగ్ హెరీమ్ 4. అల్బర్ట్

**15. 'సాంఘికశాస్త్ర విద్యాప్రణాళికలో మానవహక్కుల భావన, అనుదిన సమస్యలైన జల, ఇంధన, శక్తి వినియోగం మరియు పర్యావరణ కాలుష్యం వంటి చర్చనీయాంశాలు చేర్చబడాలి - అనునది వీరి సూచనలలో ముఖ్యమైన వాటిలో ఒకటి**

1. జాతీయ విద్యా ప్రణాళికా చట్రం - 2005
2. జాతీయ విద్యా ప్రణాళికా చట్రం - 2000
3. జాతీయ విద్యా విధానం - 1986
4. నూతన విద్యా విధానం - 2016

**16. "ఘాతాలు మరియు ఘాతాంకాలు నందలి అంశములు వాటి క్లిష్టత ప్రకారం 6 , 7 మరియు 8 తరగతులకు విభజించబడినవి - ఇది ఈ క్రింది కరికులం నిర్వహణా విధానము**

1. శీర్షికా పద్ధతి
2. తార్కిక పద్ధతి
3. ఏకకేంద్ర పద్ధతి
4. సహసంబంధ పద్ధతి

**17. మూల్యాంకనం ఉద్దేశం విద్యాలక్ష్యాల సాధన తప్ప మార్కులు ర్యాంకులు కాదన్న నివేదిక / చట్రం**

1. దవే నివేదిక
2. జాతీయ విద్యా ప్రణాళికా చట్రం
3. ముదిలియార్ నివేదిక
4. యశ్పాల్ నివేదిక

**18. విద్యార్థులు పై తరగతులకు వెళ్లారనే ఉద్దేశంతో 'ప్రత్యుత్పత్తి వ్యవస్థ' పాఠం నందలి క్లిష్టమైన భావనలను వివరణాత్మకంగా వివరించుట - ఇది ఈ పాఠ్య ప్రణాళికా వ్యవస్థీకరణ విధానము**

1. ఏకకేంద్రక విధానము 2. శీర్షికా విధానము
3. యూనిట్ విధానము 4. తార్కిక విధానము

**19. While framing the curriculum , the learners are identified in terms of**

1. their height 2. their age group
3. their weight 4. their colour

**20. NCF - 2005 believes that a curriculum should be**

1. holistic in approach to learning
2. confined to textbook only
3. a tool to reduce learners curiosity
4 . a framework that encourages teacher centred classroom

**21. భిన్నాల నందలి భావనలను, వాటి క్లిష్టత ఆధారంగా 6, 7 మరియు 8 తరగతులకు విభజించబడునట్లుంటే, అది ఈ కరికులం నిర్వహణా పద్ధతి**

1. తార్కిక పద్ధతి 2. శీర్షికా పద్ధతి
3. ఏకకేంద్ర పద్ధతి 4. సహసంబంధ పద్ధతి

**22. విద్యార్థుల వయస్సుకు తగినట్లుగా ఏఏ వ్యాసక్తులను అందించాలో కచ్చితంగా నిర్ణయించడం అవసరం - అని కరికులంను నిర్వచించినవారు**

1. పెస్టాలజీ 2. పి.శామ్యూల్
3. కన్నింగ్ హెం 4. ఆల్బర్ట్

**23. ఒక శీర్షికకు సంబంధించిన విషయాన్ని అంచెలంచెలుగా వివిధ స్థాయిలలో అభివృద్ధి చెందించే పాఠ్యప్రణాళికా నిర్మాణ ఉపగమము**

1. శీర్షికా ఉపగమము
2. ఏకకేంద్రక ఉపగమము
3. ప్రక్రియా ఉపగమము
4. భావన ఉపగమము

**24. కరికులం అను పదం దీని నుండి వచ్చినది**

1. Carier 2. Caurier
3. Currere 4. Carrier

**25. Curriculum is a very comprehensive term. It is highly inclusive and includes every thing learners do**

1. before their schooling
2. during the course of their study .
3. after the course of their study .
4. after they dropout from the school

**26. Identify the false statement.**

1. NCF-2005 proposed child Centred Education
2. NCF-2005 suggested that Textbooks and other learning materials should facilitate different learning activities
3. NCF-2005 recommended for Teacher Centred Education .
4. NCF - 2005 suggested to link classroom learning activities with life outside school..

**27. While framing the curriculum for a large group of learners spread across the state, the golden rule applied is .......**

1. highly complex    2. average as positive
3. below average    4. very low standard

**28. పాఠశాల విద్యార్థుల పురోభివృద్ధికి కల్పించిన వ్యాసక్తులన్నీ కలిసి విద్యాప్రణాళిక అవుతుంది - అని నిర్వచించినవారు**

1. కన్నింగ్ హెూమ్    2. పి.శామ్యూల్
3. ఆల్ బర్టీ    4. పెస్టాలజీ

**29. విద్యార్థులలో వైయక్తిక భేదాలు, సామర్థ్యాలు, అభిరుచులు, ఉద్వేగాలు వంటి వాటికి సాంఘికశాస్త్ర విద్యాప్రణాళిక అభివృద్ధిలో ప్రాధాన్యతను ఇచ్చిన ఉపగమము**

1. తార్కిక ఉపగమము
2. సహసంబంధ ఉపగమము
3. యూనిట్ ఉపగమము
4. మనోవైజ్ఞానిక ఉపగమము

**30. ఈ ఉపగమం ప్రకారం, శిశువు తన పూర్వ జ్ఞానం అనుభవాల ఆధారంగా నూతన భావనలను అవగాహన చేసుకొని జ్ఞాన నిర్మాణం చేసుకోవడం జరుగుతుంది.**

1. యూనిట్ ఉపగమం
2. నిర్మాణాత్మక ఉపగమం
3. కాలానుగుణ ఉపగమం
4. ఏకకేంద్ర ఉపగమం

**31. ఆధునిక భౌతికశాస్త్రంలో పరమాణు నిర్మాణం, రేడియో ధార్మికత, కృత్రిమ పరివర్తనం అనే వరుస క్రమంలో పాఠ్యభాగాలు అమర్చబడిన పాఠ్యప్రణాళికా వ్యవస్థీకరణ విధానం**

1. అంశాల పద్ధతి
2. తార్కిక క్రమ పద్ధతి
3. ఏకకేంద్రక పద్ధతి
4. సర్పిల పద్ధతి

**32. క్రింది పాఠ్య ప్రణాళిక వ్యవస్థీకరణ విధానములో కొన్ని పాఠ్యాంశాలకు సంబంధించిన సమగ్ర జ్ఞానం ఒకే తరగతి లో ఇవ్వబడుతుంది.**

1. శీర్షికా పద్ధతి    2. ఏకకేంద్రక పద్ధతి
3. భావనా పద్ధతి    4. చారిత్రక పద్ధతి

**33. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ సిఫారసుల ననుసరించి సాంఘిక శాస్త్ర విద్యా ప్రమాణాలు నిర్ణయించబడినాయి**

1. జాతీయ విద్యా ప్రణాళికా చట్రం - 2005
2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా ప్రణాళికా చట్రం - 2011
3. జాతీయ విద్యా ప్రణాళికా చట్రం - 2005 మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా ప్రణాళికా చట్రం - 2011
4. విద్యా హక్కు చట్టం - 2009 మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా ప్రణాళికా చట్రం - 2011

**34. కింది వాటిలో పాఠ్య ప్రణాళిక లక్షణం కానిది**

1. పాఠశాలలో, పాఠశాల వెలుపల విద్యార్థులు పొందే అనుభవాల సమగ్ర రూపం
2. తరగతి జీవన మొత్తం
3. శాస్త్ర మంటే చేయడం అనే దానికి ప్రక్రియా విధానంలో భావనను తెలియ చేస్తుంది

1. 1, 2    2. 2, 3
3. 1, 3    4. ఏదికాదు

**35. జాతీయ విద్యాప్రణాళిక చట్రం-2005, సాంఘికశాస్త్ర విద్యా ప్రణాళికలో ఈ అంశాలకు ప్రాధాన్యతనిచ్చింది.**

1. అభివృద్ధి అంశాలు, సమస్యలు
2. జాతీయ దృక్పథాలు
3. స్థానిక అవసరాలకు అవకాశం
4. జాతీయ దృక్పథంతోపాటు, స్థానిక అవసరాలకు ప్రాధాన్యతను ఇచ్చి రెండింటి మధ్య సమతుల్యత పాటిందుకు

**36. మొదటిసారిగా దేశం మొత్తానికి పది (10) సాధారణ మౌలిక అంశాలను గుర్తించినది**

1. జాతీయ విద్యావిధానం - 1986
2. జాతీయ విద్యావిధానం - 1968
3. జాతీయ విద్యా ప్రణాళికా చట్రం - 2000
4. పది సం.ల పాఠశాల విద్యాప్రణాళిక - 1975

37. ఈ కమిటీ సిఫారసులకు అనుగుణంగా 10 సం.ల పాఠశాల విద్యాప్రణాళికలో సాంఘికశాస్త్రం ఒక ప్రధాన విషయంగా గుర్తించబడింది.
1. యశ్ పాల్ కమిటీ
2. ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ
3. రామమూర్తి కమిటీ
4. చతుర్వేది కమిటీ

38. క్రింది వానిలో విద్యాప్రణాళిక నిర్మాణ సూత్రం కానిది
1. ప్రయోజన విలువ సూత్రం
2. సహసంబంధ సూత్రం
3. శిశుకేంద్రీకృత ప్రణాళిక సూత్రం
4. సర్పిల ఉపగమము

39. కరిక్యులం ఈ లక్షణం కలిగి ఉండాలి
1. అనమ్యత 2. స్థితిస్థాపకత
3. పరిమితత్వం 4. అపరిమితత్వం

40. 8వ తరగతిలో పౌనఃపున్య విభజన పట్టికలు మరియు రేఖాచిత్రపటాలు 9, 10 తరగతులలో సాంఖ్యక శాస్త్రం అనువర్తనాలు అనే యూనిట్లు మన రాష్ట్ర గణిత పాఠ్య పుస్తకాలలో పొందుపరిచారు. దీనిలో అనుసరించిన విద్యా ప్రణాళిక వ్యవస్థీకరణ పద్ధతి
1. శీర్షికా పద్ధతి 2. ఏకకేంద్ర పద్ధతి
3, సర్పిల పద్ధతి 4. నిర్దిష్ట పద్ధతి లేదు

41. క్రింది వానిలో కరికులం నిర్మాణ సూత్రం కానిది
1. ప్రయోజన విలువ సూత్రం
2. సన్నాహక విలువ సూత్రం
3. క్రమశిక్షణా విలువ సూత్రం
4. సర్పిల అమరిక సూత్రము

42. గణిత విద్యాప్రణాళిక తయారీలో సాంఘీక స్థితిగతులను పరిగణలోనికి తీసుకోవడం ఈ శాస్త్ర పరిజ్ఞానానికి సంబంధించినది
1. సమాజ శాస్త్రం 2. తత్వశాస్త్రం
3. మనోవిజ్ఞాన శాస్త్రం 4. చరిత్ర

43. పాఠ్య ప్రణాళిక అనునది కొఠారి కమీషన్ ఉద్దేశ్యంలో
1. పాఠ్యశాల మొత్తం
2. పాఠ్య పాఠ్యేతర అంశాల మొత్తం
3. అనుభవాల మొత్తం
4. విద్యార్థికి అందించే జ్ఞానం

44. ప్రాథమిక దశలో విద్యార్థికి సంబంధించిన సామాజిక, భౌతిక, జీవ సంబంధమైన పరిసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలి అని సూచించినది?
1. ఈశ్వరీభాయ్ పటేల్ కమిటి
2. సెకండరీ విద్యా కమిషన్
3. NPE-88 4. కొఠారీ కమిషన్

45. శాస్త్ర విషయాలకు సంబంధించిన చాలా విషయాలు ప్రాథమిక స్థాయిలో ఈ విధానంలో రూపొందించబడ్డాయి
1. ఏకకేంద్ర విధానం 2. సర్పిల విధానం
3. శీర్షిక విధానం 4. మిశ్రమ విధానం

46. సాంఘిక శాస్త్ర విద్యా ప్రణాళిక సమగ్రంగా ఉండాలి కాని అధిక సమాచారంతో భారం మోపబడినదిగా ఉండ కూడదు" - అని పేర్కొన్నది
1. విద్యా ప్రణాళిక సమీక్ష - 1988
2. జాతీయ విద్యా ప్రణాళికా చట్రం (పాఠశాల విద్య)-2000
3. జాతీయ విద్యా ప్రణాళికా చట్రం - 2005
4. పది (10) సం..ల పాఠశాల విద్యాప్రణాళిక 1975

47. 'ఒక అంకెతో కూడికలు ఒకటవ తరగతిలో, రెండంకెలతో కూడికలు రెండవ తరగతిలో, మూడు అంకెలతో కూడికలు మూడవ తరగతిలో ఉండునట్లుగా ఏర్పాటు చేయబడిన విద్యాప్రణాళికా విధానము
1. శీర్షికా పద్ధతి 2. ఏకకేంద్ర పద్ధతి
3. తార్కిక పద్ధతి 4. సహసంబంధ పద్ధతి

48. సాంఘికశాస్త్ర విషయ వ్యవస్థీకరణకు సంబంధించి, "వివిధ సామాజిక శాస్త్రాలలోని ముఖ్యమైన విభాగాలను గుర్తించి వాటిని కలిపి ఒక సమైక్య పాఠ్యక్రమం (integrated syllabus) గా రూపొందించాలి" అని సూచించినది
1. పది సంవత్సరాల పాఠశాల విద్యాప్రణాళిక - 1975
2. సెకండరీ విద్యా కమీషన్ - 1952
3. కొఠారి కమీషన్ - 1964 - 66
4. జాతీయ విద్యావిధానం - 1986

49. పాఠ్య ప్రణాళికను ఏర్పాటు చేయటంలో ఈశ్వరీభాయ్ పటేల్ కమిటి సూచన కానిది
1. సృజనాత్మక శక్తిని పెంపొందించటం
2. పరిశీలన ద్వారా సమాచార సేకరణకు తోడ్పడదు
3. స్వయం అభ్యసనలో నైపుణ్యాలను ఏర్పరచటం
4. ఆట పాటల ద్వారా జట్టు భావనను పెంపొందించటం

50. ప్రాథమిక స్థాయిలో పర్యావరణ విద్య పరిసరాల విజ్ఞానంలో అధిక ప్రాధాన్యతను కలిగి వున్న అంశం
1. పరిసరాలలోని మొక్కలు జంతువులు
2. ఆరోగ్యం
3. శరీర నిర్మాణం - విధులు
4. వ్యవసాయం

51. "శాంతి కోసం విద్య" ను ప్రతిపాదించినది
1. NCF-05 2. RTE- 09
3. NPE-86 4. కొఠారీ కమిషన్

52. "పాఠశాల ఆవరణలో, తరగతి గదిలో, ప్రయోగశాలలో, ఆటస్థలంలో, ఉపాధ్యాయులతో, ఇతర విద్యార్థులతో ఏర్పడే అనేక రకాలైన సత్సంబంధాలు, అనుభవాల మొత్తం విద్యా ప్రణాళిక అవుతుంది" - అని నిర్వచించినవారు
1. పెస్టాలజీ 2. పి.శామ్యూల్
3. కన్నింగ్ హెూమ్ 4. అల్బర్ట్

53. సాంఘిక శాస్త్ర బోధనా ఉపగమాల్లో అత్యంత క్లిష్టమైనది
1. సమైక్య పద్ధతి 2. కృత్యాధార పద్ధతి
3. మిశ్రమ పద్ధతి 4. సహసంబంధ పద్ధతి

54. 205 సులభం నుంచి కఠినానికి సూత్రం ఆధారంగా విద్యా ప్రణాళిక నిర్మాణం ఈ పద్ధతిని సూచిస్తుంది.
1. మనోవైజ్ఞానిక పద్ధతి 2. ఏకకేంద్ర పద్ధతి
3. సర్పిల పద్ధతి 4. శీర్షిక పద్ధతి.

55. ఒక సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు, 'స్త్రీ పురుష సమానత్వం', అను పాఠ్యాంశం బోధించడానికి ముందు, విద్యార్థులతో 'తమ ఇండ్లలో తల్లిదండ్రులు కుమారులను, కుమార్తెలను ఏ విధంగా చూస్తున్నారు' అని తరగతి గదిలో చర్చ ప్రారంభించాడు. ఈ సన్నివేశంలో ఆ ఉపాధ్యాయుడు ఉపయోగించిన బోధనా సూత్రం.
1. తెలిసిన దాని నుండి తెలియని దానికి
2. సంక్లిష్టమైన వాటి నుండి సరళతకు
3. క్లిష్టమైన వాటి నుండి సులభమైన వాటికి
4. సుదూరం నుండి సమీపంనకు

56. 'సౌష్ఠవం' నకు సంబంధించిన అన్ని భావనలు 6వ తరగతిలోనే పూర్తిగా బోధించునట్లుండే కరికులం నిర్వహణ విధానము
1. ఏకకేంద్ర పద్ధతి
2. శీర్షికా పద్ధతి
3. సర్పిల పద్ధతి
4 తార్కిక, మనోవైజ్ఞానిక పద్ధతి

57. మన రాష్ట్రంలోని ప్రస్తుత సాంఘికశాస్త్ర పాఠ్యపుస్తకాల రూపకల్పనలో క్రింది ఉపగమం పరిగణనలోకి తీసుకొనబడలేదు.
1. ప్రత్యేక విషయ ఉపగమము
2. సమైక్యతా ఉపగమము
3. ఇతివృత్త ఉపగమము
4. సహసంబంధ ఉపగమము

58. విషయ పరిపూర్ణత, విషయ కాఠిన్యత అనే సూత్రాలపై ఆధారపడే విద్యా ప్రణాళికా ఏర్పాటు పద్ధతి
1. శీర్షిక పద్ధతి 2. ఏకకేంద్ర పద్ధతి
3. సర్పిల పద్ధతి 4. సమైక్య పద్ధతి

59. ఈ అభ్యసనా ఉపగమం, ప్రాథమిక స్థాయిలో పరిసరాల విజ్ఞానబోధన జరిగేటపుడు అభ్యాసకుల అంతర్గత సామర్థ్యాలను గుర్తించునట్లుగా, వారి సామర్థ్యాలకు అనుగుణంగా అభ్యసన జరుగునట్లుగా స్థానం కల్పిస్తుంది.
1. విషయాధార ఉపగమము
2. ఆగమనాత్మక ఉపగమము
3. కృత్యాధార ఉపగమము
4. సమ్మిశ్రణ ఉపగమము

60. సాంఘిక శాస్త్ర విద్యాప్రణాళిక రూపకల్పనలో ఈ కింది అంశాలపై జాతీయ విద్యావిధానం-1986 దృష్టి పెట్టలేదు.
1. భారతదేశ స్వాతంత్ర్యోద్యమము, స్త్రీ, పురుష సమానత్వం పరిసరాల పరిరక్షణ
2. చిన్నకుటుంబ భావన, శాస్త్రీయ దృక్పథాభివృద్ధి, సమానత్వం
3. రాజ్యాంగములో పొందుపరచిన హక్కులు, బాధ్యతలు, భారతదేశ సాంస్కృతిక వారసత్వ సంపద
4. పౌరులలో అసమానతలు, భిన్నత్వము, సాంఘిక-సాంస్కృతిక అంతరాల పెంపుదల

61. ప్రస్తుతం మనరాష్ట్రంలో ఎలిమెంటరీ స్థాయిలోని సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకాలు ఈ ఉపగమము ఆధారంగా రూపొందించిబడినవి.
1. అంతరీతి ఉపగమము 2. ఇతివృత్త ఉపగమము
3. వర్తుల ఉపగమము 4. కాలానుగుణ పగమము

62. **The three Language Formula was earlier proposed in :**
1. The National Educational Policy - 1968
2. N.C.F-2005
3. Programme of Action - 1992
4. State Curriculum Framework -2011

63. విద్యా ప్రణాళిక సరళ అంశాల నుండి సంక్లిష్ట అంశాల వైపు అమర్చబడాలి
1. తార్కిక సూత్రం 2. కఠినతా సూత్రం
3. సృజనాత్మక సూత్రం 4. క్రమ శిక్షణ సూత్రం

64. శాస్త్రమంటే చేయటం అనేదానికి ప్రక్రియ విధానంలో భావనలు తెలుపునది
1. విద్యా ప్రణాళిక 2. విషయ ప్రణాళిక
3. పాఠ్య పథకం 4. వార్షిక పథకం

65. విద్యార్థి ఆసక్తులకు, అవసరాలకు, సామర్థ్యాలకు ప్రాముఖ్యత నివ్వాలి అని తెలిపే విద్యా ప్రణాళిక ఏర్పాటు సూత్రం
1. కఠినతా సూత్రం 2. శిశు కేంద్రీకృత సూత్రం
3. మనో వైజ్ఞానిక సూత్రం 4. తార్కిక సూత్రం

**66. Analysis of speech units larger than the sentences and of their relationship to the contexts in which they are used. The above sentence is the definition of**

1. a curriculum 2. a discourse
3. a syllabus 4. a learner

**67. భారతీయులందరూ ఒకటే అన్న సూత్రాన్ని ద్వితీయ భాషావాచకాలు ప్రతిబింబించాలి. ఇది**

1. సాంస్కృతిక అంశం 2. సామాజిక అంశం
3. సాహిత్య అంశం 4. వ్యక్తిగత అంశం

**68. Full form of NCFSE is**

1. Notional Continuous Framework for Social Education.
2. Notional Continuous Framework for School Education.
3. National Comprehensive Framework for Social Education.
4. National Curriculum Framework for School Education.

**69. తెలిసిన నుండి తెలియని అంశాల బోధన అనే సూత్రం పై ఆధార పడేది**

1. శీర్షిక పద్ధతి 2. ఏక కేంద్ర పద్ధతి
3. సర్పిల పద్ధతి 4. unit పద్ధతి

**70. ఈశ్వరీభాయి పటేల్ కమిటీ 1977లో ప్రవేశ పెట్టిన ఒక ముఖ్యమైన సిఫారసు**

1. సాంఘిక ఉపయోగ ఉత్పాదక పని
2. బేసిక్ విద్యావిధానము
3. పాఠశాలల సంచి బరువు తగ్గింపు
4. రెసిడెన్షియల్ బ్రిడ్జి కోర్సులు

**71. dentify the false statement**

1. All objectives of framing a curricu should be observable
2. All objectives of framing a curriculum should be ambiguous
3. All objectives of framing a curriculum should be measurable
4. All objectives of framing a curriculum should be practical

**72. National Curriculum Framework 2005 proposed**

1. Teacher Centred Education
2. Materials as the Centre of Education
3. Child Centred Education
4. to encourage rote learning

**73. ఒక సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు బోధనాభ్యసన సామాగ్రిని తయారు చేయడం మరియు దానిని వినియోగించడం ఈ బోధనా దశలో చేపట్టవచ్చు**

1. పూర్వబోధనా దశ, మధ్యబోధనా దశ
2. మధ్యబోధనా దశ
3. ఉత్తరబోధనా దశ
4. మధ్యబోధనా దశ, ఉత్తరబోధనా దశ

**74. విద్యార్థి చూడగల, పరస్పర సంబంధం గల పాఠ్య విషయాలు కలిగిన ఒక సమైక్య భాగం యూనిట్ - అని నిర్వచించినవారు**

1. మోరిసన్ 2. ప్రెస్టన్
3. రైబర్న్ 4. శామ్ ఫోర్డ్

**75. విద్యా ప్రణాళికలో చేరనిది**

1. పాఠ్యంశాలు 2. పాఠ్యేతర అంశాలు
3. సహపాఠ్యంశాలు 4. ఏదికాదు

**76. భారతీయులందరూ ఒకటే అన్న సూత్రాన్ని ద్వితీయ భాషా వాచకాలు ప్రతిబింబించాలి. ఇది**

1. సాంస్కృతిక అంశం 2. సామాజిక అంశం
3. సాహిత్య అంశం 4. వ్యక్తిగత అంశం

**77. Identify the guiding principle that was not there in NCF 2005**

1. Connecting knowledge to life outside
2. Child must be an active participant
3. Learning should be interesting and enjoyable
4. Encourage rote learning methods

**78. A discourse is a**

1. book that gives the meanings of words . .
2. guide that contains translated texts .
3. study of meaningful language units larger than a sentence. Andala
4. grammar element learnt before learning a language

**79. ఒక శీర్షికను అర్థవంతమైన భాగాలుగా విడగొట్టిన తరువాత మొదటి భాగాన్ని ఒక తరగతిలో బోధించిన తరువాత తదుపరి భాగాన్ని తరువాత తరగతిలో బోధించే విద్యా ప్రణాళిక వ్యవస్థాపన పద్ధతి**

1. శీర్షిక పద్ధతి 2. ఏకకేంద్ర పద్ధతి
3. విశ్లేషణ పద్ధతి 4. సర్పిల పద్ధతి

**80. ఆధునిక సమాజంలో పిల్లలు జీవించడానికి అవసరమైన విషయ పరిజ్ఞానాన్ని అందించే ప్రణాళిక**

1. సంస్థా గత ప్రణాళిక 2. విద్యాప్రణాళిక
3. సహవిషయాంశ ప్రణాళిక 4. విషయ ప్రణాళిక

**81. పాఠశాల అభివృద్ధి ప్రణాళికను తయారుచేసేది?**
1. సర్పంచ్ నాయకత్వంలో వార్డు సభ్యులు
2. మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం
3. పాఠశాల సముదాయంలోని విద్యార్థుల తల్లిదండ్రులు
4. పాఠశాల యాజమాన్య కమిటీ

**82. క్రింది వానిలో విద్యాప్రణాళిక వ్యవస్థాపనకు సంబంధం లేనిది**
1. ఆగమన పద్ధతి 2. శీర్షిక పద్ధతి
3. సర్పిల పద్ధతి 4. ఏకకేంద్ర పద్ధతి

**83. విద్యాప్రణాళిక వ్యవస్థీకరణలో శీర్షికా పద్ధతిలోని లోపాలన్నీ ఈ పద్ధతిలో నివారించబడ్డాయి.**
1. తార్కిక పద్ధతి 2. సమైక్య పద్ధతి
3. సర్పిల పద్ధతి 4. యూనిట్ పద్ధతి

**84. గణిత ఉపాధ్యాయునిగా, శిశుకేంద్ర కరికులమ్‌ను గూర్చి నీ అవగాహన**
1. తేలికైన విషయాలు చేర్చాలి
2. వాని అభిరుచి మరియు ఆసక్తికి సంబంధించిన విషయాలు ఉండాలి.
3. క్రమశిక్షణ విషయాలైన బీజగణితం, త్రికోణమితి విషయాలను చేర్చాలి
4. రేఖాగణితానికి సంబంధించిన ఎక్కువ విషయాలు చేర్చాలి.

**85. విద్యా ప్రణాళిక అనగా**
1. విద్యకు సంబంధించిన అన్ని అంశములను ప్రణాళికలో చేర్చుట
2. పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలు చేర్చుట
3. సహపాఠ్య కార్యక్రమాలు చేర్చుట
4. అనుబంధ పాఠ్యకార్యక్రమాలు చేర్చుట

**86. విద్యార్థిని పరిశోధకుని స్థానంలో ఉంచగల పాఠ్యప్రణాళిక నిర్మాణ సూత్రం**
1. సమాజ కేంద్రీకృత సూత్రం
2. దూరదృష్టి సూత్రం
3. సృజనాత్మక సూత్రం
4. సనాతన సూత్రం

**87. విద్యా వ్యవస్థ సాధించాల్సిన గమ్యాలను, ఉద్దేశాలను నిర్దేశించేది**
1. విద్యాప్రణాళిక 2. పాఠ్యప్రణాళిక
3. యూనిట్ ప్రణాళిక 4. సూక్ష్మ ప్రణాళిక

**88. వ్యక్తిగత ప్రయోగశాల అనుభవాలతోపాటు చేనేత కార్మికుల గృహసందర్శనం వంటి క్షేత్ర అనుభవాలకు కూడా ప్రాధాన్యత యిచ్చే విద్యాప్రణాళికా నిర్మాణ సూత్రము...**
1. సమైక్యతా సూత్రము
2. పరిరక్షణా సూత్రము
3. పరిపక్వతా సూత్రము
4. కృత్యకేంద్రీకృత సూత్రము

**89. "విద్యాప్రణాళిక అను సాధనం కళాకారుడి లాంటి ఉపాధ్యాయుని చేతిలోని పదార్థాలకు (విద్యార్థులు) రూపమివ్వటానికి అతని ఆదర్శాల (ఉద్దేశాల) ప్రకారం అతని స్టూడియో (పాఠశాల)లో రూపుదిద్దుకుంటుంది." అని నిర్వచించిన వారు**
1. సియద్దీన్ 2. స్పియర్స్
3. కన్నింగ్‌హామ్ 4. ఫ్రొబెల్

**90. 'ఒక బిడ్డ భవిష్యత్తు పాఠశాల భవిష్యత్తు, సమాజ భవిష్యత్తులే కాక మానవజాతి భవిష్యత్తు మొత్తం ఉపాధ్యాయునిపైనే ఆధారపడి ఉంది' అని చెప్పినవారు**
1. సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జిడ్డు కృష్ణమూర్తి
3. జాకీర్ హుస్సేన్ 4. స్వామి వివేకానంద

**91. మానవ ఐక్యత విద్యాప్రణాళిక ద్వారా సాధింప బడుతుందని తెలిపే 10 ఉమ్మడి మౌళికాంశాలను ప్ర తిపాదించినది.**
1. RTE Act 2009 2. APSCF 2010
3. NCF 2005 4. NPE 1986

**92. పాఠశాల విద్యాప్రణాళిక నిర్మాణంలో ఈ క్రింది సూత్రాన్ని పరిగణనలోనికి తీసికొనము**
1. ప్రయోజన సూత్రం 2. సంక్లిష్టతా సూత్రం
3. సంతులన సూత్రం 4. సృజనాత్మక సూత్రం

**93. క్రమానుగతంగా పాఠ్యాంశం క్లిష్టతను పెంచుతూ విద్యార్థుల మానసిక స్థాయి ఆధారంగా బోధన నిర్వహించే ఉపగమం**
1. ఏకకేంద్ర ఉపగమం
2. సమ్మిశ్రణ ఉపగమం
3. అంశ ఉపగమం
4. సహసంబంధ ఉపగమం

**94. చేపట్టబోయే ప్రాజెక్టు విద్యార్థులలో విలువలు, వైఖరులు, అభిరుచులు పెంపొందించేదిగా ఉండాలి అని చెప్పే ప్రాజెక్టు పద్ధతిలోని ప్రాథమిక సూత్రం**
1. వాస్తవికతా సూత్రం 2. ఉద్దేశం సూత్రం
3. ఉపయుక్త సూత్రం 4. అనుభవ సూత్రం

**95. RTE చట్టం 2009, చాప్టర్-4, సెక్షన్ 29 ఈ అంశమును ప్రస్తావిస్తుంది**
1. కరికులం మరియు మూల్యాంకన విధానము
2. ఉపాధ్యాయ - విద్యార్థి నిష్పత్తి
3. పరీక్షలు మరియు సర్టిఫికెట్లు
4. బాలల హక్కుల పర్యవేక్షణ

**96. సాంఘికశాస్త్ర పాఠ్య పుస్తకములో "శీతోష్ణస్థితి" అను పాఠాన్ని కాఠిన్యత తారతమ్యముతో వివిధ గ్రేడులలో చేర్చడమైనది. కరికులమ్ నిర్మాణములో ఈ పాఠ్యాంశమునకు సంబంధించి అనుసరించిన సూత్రము.**

1. సమ సంబంధ ఉపగమనము
2. సమైక్యతా ఉపగమనము
3. ఏక కేంద్రీకృత ఉపగమనము
4. అంశరీతి ఉపగమనము

**97. ఈ దిగువ పేర్కొనబడిన వివరణములను పరిశీలించండి**

ఎ. ఒక ప్రత్యేక అభ్యసన గ్రూపునకు సిద్దంచేసిన అభ్యాసనా అనుభవాలను కోర్ కరికులమ్ అంటాము

బి. అభ్యాసకుల అందరికి ప్రధానమైన అంశాలకు సంబంధించినది కోర్ కరికులమ్

సి. కోర్ కరికులమ్ అనునది సాధారణ విద్యకు, ఉమ్మడి అభ్యాసనాలకు దగ్గరగా సంబంధించినది

డి. కోర్ కరికులమ్ తగ్గించలేనంత సంక్షిప్త అంశాలను పొందుపరిచే ప్రయత్నం చేయును.

ఇందులో సరియైన వివరణ/వివరణలు :

1. ఎ మాత్రమే
2. బి మరియు డి మాత్రమే
3. ఎ మరియు డి మాత్రమే
4. బి, సి మరియు డి మాత్రమే

**98. కరికులమ్ నిర్మాణములో ఏ ఉపగమము నందు విషయ అభ్యసం నిరంతరముగాను అంతరాయం లేకుండను ఉండును?**

1. ఏక కేంద్రీకృత ఉపగమనము
2. సమ్మిళిత ఉపగమనము
3. అంశ ఉపగమనము
4. వంశాదార ఉపగమనము

**99. కరికులమ్ సిద్ధం చేయుటలో ఒక సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విషయాన్ని భౌతిక, సాంఘిక పరిసరమలతో జతపరిచాడు. ఈ ప్రక్రియ కరికులమ్ నిర్మాణమునకు సంబంధించిన ఈ సిద్ధాంతము ఆధారంగా ఉంది?**

1. సమాజ కేంద్రీకృత సిద్ధాంతము
2. అన్యోన్య సంబంధ సిద్ధాంతము
3. మానవ సంబంధాలను అవగాహన చేసుకొను సిద్ధాంతము
4. అభిరుచి సిద్ధాంతము

**100. జాతీయ విద్యావిధానం 1986 ప్రకారం జాతీయ విద్యా ప్రణాళికలో స్థానిక అంశాలకు ఇవ్వవలసిన ప్రాధాన్యతా శాతం**

1. 20% 2. 30% 3. 40% 4. 25%

**101. విద్యా ప్రణాళికపై కన్నింగ్‌హాం నిర్వచనం ప్రకారం 'ఆదర్శాలు' వీటిని సూచిస్తాయి**

1. ఉద్దేశాలు మరియు లక్ష్యాలు
2. విలువలు మరియు స్పష్టీకరణలు
3. వైఖరులు మరియు సహజ సామర్థ్యాలు
4. అభిరుచులు మరియు అలవాట్లు

**102. "శాంతి కోసం విద్యను" ప్రతిపాదించినది**

1. NCERT 2. NPE -1986
3. APSCF-2011 4. NCF-2005

**103. 'మన సంస్కృతీ పరంపర నుండి ఆశించదగిన జ్ఞానం, అవగాహన, నైపుణ్యాలు, వైఖరులను వ్యవస్థీకరించే యోజనే విద్యాప్రణాళిక' అని పేర్కొన్న విద్యావిధానం**

1. 1978 నాటి జాతీయ విద్యా విధానం
2. 1986 నాటి జాతీయ విద్యావిధానం
3. 2011 నాటి రాష్ట్ర విద్యావిధానం
4. 2012 నాటి పుస్తకరచనా విధానం

**104. క్రింది వానిలో కరిక్యులం నిర్మాణ సూత్రాలు**

ఎ. సమాజ కేంద్రిత బి. క్రమశిక్షణా విలువ
సి. సర్పిల ఉపగమము డి. ప్రయోజనాత్మక విలువ

1. ఎ, బి, సి 2. ఎ, బి, డి
3. ఎ, సి, డి 4. బి, సి, డి

**105. క్రిందివానిలో "సిలబస్" నిర్వహణ విధానాలు**

ఎ. శీర్షికా పద్ధతి
బి. ఆచరణాత్మక పద్ధతి
సి. సర్పిల పద్ధతి
డి. తార్కిక, మనోవైజ్ఞానిక పద్ధతులు

1. ఎ, బి, సి 2. ఎ, బి, డి
3. ఎ, సి, డి 4. బి, సి, డి

**106. అన్ని పాఠ్యాంశాలు, అన్ని తరగతులలో నేర్చుకోవడానికి వీలుకల్పించే పాఠ్యప్రణాళికా వ్యవస్థీకరణ విధానం**

1. శీర్షిక పద్ధతి 2. తార్కిక పద్ధతి
3. ఏకకేంద్రక పద్ధతి 4. మనోవైజ్ఞానిక పద్ధతి

**107. 'విద్యాలక్ష్యాల సాధనకు పాఠశాల ఉపయోగించే మొత్తం అనుభవాలే కరిక్యులమ్' అని నిర్వచించినవారు.**

1. స్పియర్స్ 2. మన్రో
3. కన్నింగ్‌హమ్ 4. సామ్యూల్

**108. బోధన ప్రణాళికలో అంతర్భాగం కానిది**

1. విద్యాప్రణాళిక 2. వార్షిక ప్రణాళిక
3. యూనిట్ ప్రణాళిక 4. పాఠ్యప్రణాళిక

**109. ప్రవర్తనా సామర్థ్యాలను వృద్ధిచేసే అనుభవాల సమూహమే**

1. మౌలిక విద్యాప్రణాళిక 2. వార్షిక ప్రణాళిక
3. పాఠ్యపథకం 4. యూనిట్ పథకం

**110.** పాఠ్యప్రణాళికను
1. వ్యవస్థీకరించిన అవగాహన అంటారు
2. సమీక్షించిన అభిరుచుల భాగం అంటారు
3. విశ్లేషించిన వైఖరుల మొత్తం అంటారు
4. <u>వ్యవస్థీకరించిన జ్ఞానభాగం అంటారు</u>

**111. శీర్షకా పద్ధతి గురించి క్రింది వాటిలో సత్య వాక్యము ఏది?**
1. <u>శీర్షికా కేంద్రమైనది</u>
2. శిశు కేంద్రమైనది
3. వ్యాప్తికి కేంద్రమైనది
4. మనోవిజ్ఞానశాస్త్ర సూత్ర కేంద్రమైనది.

**112. ఒక విషయాన్ని తీసుకొని క్రింది తరగతిలో సూక్ష్మంగా ఆ పై తరగతిలో అదే విషయానికి సంబంధించిన మరికొన్ని అ పై సంవత్సరం మరిన్ని విషయాలు బోధించేవిధంగా రూపొందించే విద్యా ప్రణాళిక వ్యవస్థీకరణ విధానం.**
1, అంశాల పద్ధతి
2. <u>ఏక కేంద్రీక పద్ధతి</u>
3. యూనిట్ పద్ధతి
4. తార్కిక క్రమ పద్ధతి

**113. విద్యార్థి సాధించాల్సిన విద్యాలక్ష్యాలు నెరవేరడానికి పాఠశాల నిర్వహించే కార్యకలపాల సమూహం**
1. <u>విద్యాప్రణాళిక</u> 2. పాఠ్య ప్రణాళిక
3. యూనిట్ ప్రణాళిక 4. గ్రంథ ప్రణాళిక

**114. "మానవుడి శారరీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తి యుక్తులను, సామర్థ్యాలను గుర్తించి సమగ్రంగా బహిర్గత మొనరించే సాధనం విద్య" అన్నది**
1. రవీంద్రనాథ్ ఠాగూర్ 2. బెంజిమన్ బ్లూమ్
3. కొమర్రాజు లక్ష్మణరావు 4. <u>మహాత్మా గాంధీ</u>

**115. క్రింది వానిలో ఒకటి కరిక్యులం నిర్మాణంలోని 10 మౌలిక అంశాలకు సంబంధించనిది.**
1. <u>సాంఘిక వివక్షత</u>
2. జాతీయ వాదం
3. మూఢ నమ్మకాల తొలగింపు
4. స్త్రీ పురుష సమానత్వం

**116. 1992లో జాతీయ సలహా సంఘం ఈ అంశాన్ని సెకండరీ పాఠశాలల కరిక్యులంలో చేర్చాలని సూచించింది.**
1. <u>కౌమార విద్య</u> 2. శాంతి విద్య
3. సమాచార సాంకేతికత 4. ఆరోగ్య విద్య

**117. పాఠ్య ప్రణాళిక ఇలా ఉండాలి :**
1. మార్పుకు తావులేకుండా
2. సుదీర్ఘంగా
3. అధిక సమయాన్ని వినియోగించేలా
4. <u>మార్పుకు వీలుగా</u>

**118. పాఠశాలలో ఒక క్రమపద్ధతిలో మొత్తం కారాచరణ పథాకాన్ని అమలు చేయడానికి ఆవశ్యకమైనది.**
1. <u>కాలనిర్ణయ పట్టిక</u> 2. పాఠ్యప్రణాళిక
3. పరిపాలన 4. సిబ్బంది

**119. ఒకే తరగతిలో 'కఠినతా సూత్రం' పునశ్చరణ సూత్రం రెండింటికి అవకాశం కల్పించబడ్డ పాఠ్యప్రణాళిక వ్యవస్థీకరణ విధానం**
1. శీర్షిక పద్ధతి 2. <u>సర్పిల పద్ధతి</u>
3. తార్కిక పద్ధతి 4. ఏకకేంద్రక పద్ధతి

**120. ఉపాధ్యాయ కేంద్ర విద్యగా కాకుండా శిశుకేంద్ర విద్యగా సాగాలన్నది.**
1. మాక్స్ ముల్లర్ 2. డార్విన్
3. <u>Blooms</u> 4. Frobel

**121. విద్యాప్రణాళిక నిర్మాణంలోని సూత్రం కానిది.**
1. శిశుకేంద్రీకృత సూత్రం 2. సన్నద్ధతా సూత్రం
3. దూరదృష్టి సూత్రం 4. <u>అనమ్యతా సూత్రం</u>

**122. ఈ క్రింది వాక్యాలలో ఏది సరైనది కాదు**
1. విద్యాప్రణాళిక, కోర్సు అధ్యయనానికి ఒక ఆధారం కలుగజేస్తుంది.
2. <u>విద్యాప్రణాళిక సిలబస్‌లో ఒక భాగం</u>
3. బోధించడానికి అవసరమైన విషయాన్ని సిలబస్ కల్గి ఉంటుంది.
4. విద్యా ఆశయాలను అమలుచేయడానికి విద్యాప్రణాళిక

**123. ప్రపంచంలోని అన్ని ఖండాలకు సంబంధించిన విషయం మొత్తం 9వతరగతి ఒక సాంఘికశాస్త్ర పాఠ్యపుస్తకంలో ఇవ్వబడింది. ఇక్కడ అనుసరించిన పాఠ్యప్రణాళిక నిర్వహణ విధానం**
1. సర్పిల పద్ధతి 2. ఏకకేంద్ర పద్ధతి
3. <u>శీర్షికా పద్ధతి</u> 4. సెమిస్టర్ పద్ధతి

**124. కరికులం ఈ లక్షణం కలిగి ఉందాలి.**
1. అనమ్యత 2. <u>స్థితి స్థాపకత</u>
2. పరిమితత్వం 4. అపరిమితత్వం

**125. ప్రాథమిక స్థాయిలో పర్యావరణ విద్య విచక్షణాయుతమైన వినియోగదారునిగా తీర్చి దిద్దటం దీనిలో ఇమిడి ఉన్న సూత్రము**
1. శిశు కేంద్రీకృత సూత్రము
2. పరిరక్షణ సూత్రము
3. <u>స్థితి స్థాపక సూత్రము</u>
4. కృత్య కేంద్రీకృత సూత్రము

**126. పది జాతీయ మౌలిక విద్యా ప్రణాళిక రంగాలను దృష్టి యందుంచుకొని పాఠశాల స్థాయి విద్యా ప్రణాళికలను సంస్కరించి సవరించిన పాఠ్య పుస్తకాలను ఆంధ్రప్రదేశ్**

రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర మంతటా ఈ విద్యా సంవత్సరం నుంచి పాఠశాలల్లో దశల వారీగా ప్రవేశ పెట్టింది.
1. 1992-93 2. 1993-94
3. 1995-96 4. 1994-95

**127.** విద్యార్థి వాస్తవ జీవిత సమస్యలను ఎదుర్కోవడానికి తగిన సామర్థ్యాన్ని పెంపొందించే జీవితాన్ని సరిదిద్దుకోగల జ్ఞానాన్ని ఇవ్వడమే ఈ యూనిట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం
1. వనరుల యూనిట్
2. బోధనా యూనిట్
3. అనుభవ ప్రాముఖ్య యూనిట్
4. నిర్మాణాత్మక యునిట్

**128.** 8 నుండి 10 తరగతుల వరకు గల "రవాణా విద్య" అను అంశము ఈ ఉపగమము క్రింద అమర్చబడినది
1. ఏకకేంద్ర ఉపగమము
2. సమైక్య ఉపగమము
3. కాలక్రమ ఉపగమము
4. సమ్మిశ్రణ ఉపగమము

**129.** కార్యనిర్వహణ కేంద్రంగా కల్గిన యూనిట్
1. బోధనా యూనిట్
2. నిర్మాణాత్మక యూనిట్
3. విషయజ్ఞాన యూనిట్
4. వనరుల యూనిట్

**130.** ప్రారంభ దశలో అధ్యయనాంశాలన్ని సంగ్రహరూప చిత్రణ గా కల్గి ఉందు ఉపగమము.
1. వరులాకార ఉపగమము
2. అంశ ఉపగమము
3. కాలక్రమ ఉపగమము
4. ఏకకేంద్ర ఉపగమము

**131.** విద్యా ప్రణాళికలో విషయాన్ని బట్టి మారనిది
1. ఆశయం 2. లక్ష్యం
3. బోధనా పద్ధతి 4. స్పష్టీకరణలు

**132.** సాంఘీక శాస్త్రాన్ని సమైక్యతా రీతిలో బోధించుట వలన విద్యార్థి
1. ఒక విషయంతో సంబంధం గల ఇతర విషయాలను అవగాహన చేసుకుంటాడు
2. విషయం ఎడల స్థిరమైన అభిప్రాయం ఏర్పరుచుకుంటాడు
3. వివిధ విషయాల మధ్య గల వైరుధ్యానికి సంబంధించిన జ్ఞానాన్ని పొందుతాడు
4. అర్థరహితమైన సమాచారాన్ని గుర్తిస్తాడు

**133.** 'యూనిట్ ఉపగమము' ఈ మానసిక శాస్త్రజ్ఞుల ఆధారంగా రూపొందించబడినది.
1. ప్రమేయాత్మక శాస్త్రవేత్తలు
2. గెస్టాల్ట్ మానసిక శాస్త్రవేత్తలు
3. ప్రయోగాత్మక మానసిక శాస్త్రవేత్తలు
4. ప్రవర్తనా శాస్త్రవేత్తలు

**134.** రిసోర్స్ యూనిట్ ప్రధానంగా వీరి ఉపయోగార్థం ఉద్దేశింపబడినది.
1. ఉపాధ్యాయులు 2. విషయ నిపుణులు
3. విద్యార్థులు 4. పర్యవేక్షకులు

**135.** 'భారత రాజ్యాంగం ఆదేశ సూత్రాలు' అను విషయాన్ని బోధించుట ద్వారా క్రింది వానిలో ఏ మౌళికాంశాన్ని సాధించవచ్చును?
1. శాస్త్రీయ దృక్పథం
2. మన సాంస్కృతిక వారసత్వం
3. భారతదేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర
4. స్త్రీ పురుషుల సమానత్వం

**136.** కరికులమ్ మరియు సిలబస్‌లు ..........
1. రెండూ తరగతి వారిగా ఉంటాయి
2. రెండూ స్థాయివారిగా ఉంటాయి
3. తరగతి వారిగా, స్థాయివారిగా ఉంటాయి
4. స్థాయివారిగా, తరగతి వారిగా ఉంటాయి

**137.** విద్యార్థులు విద్యాప్రణాళిక మాధ్యమం ద్వారా విద్యా లక్ష్యాలను సాధించటానికి ప్రయత్నిస్తారు ఎందుకనగా
1. మారుతున్న సాంఘీక అవసరాల కనుగుణంగా విషయాన్ని ఎంపిక చేయాలి
2. విద్యాప్రణాళిక శాస్త్రీయ పద్ధతిలో రచించి పొందు పరచాలి
3. విద్యాప్రణాళిక పదార్థము విద్యార్థుల దైనందిన జీవితంలో ఉపయోగపడే ప్రకరణాలుగా ఉంటుంది
4. ఒక మంచి విద్యా ప్రణాళిక మాత్రం విద్యా లక్ష్యాలను సాధించుటకు సహకరించదు

**138.** ఒకే అంశాన్ని ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత స్థాయిలలో క్రమంగా నేర్చుకునే విధానము :
1. అంశముల వారీ విధానము
2. ఏక కేంద్రీకృత విధానము
3. యూనిట్ విధానము
4. విషయ విధానము

**139.** మన రాష్ట్రంలోని విషయ ప్రణాళికల నిర్మాణానికి ఆధారం
1. జనార్ధన రెడ్డి కమిటి నివేదిక
2. యశ్ పాల్ కమిటి నివేదిక
3. జాతీయ విద్యావిధానం - 1986
4. రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రం - 2011

**140. కింది వానిలో ఒకటి భారత రాజ్యాంగములో కలదు.**
1. నియత విజ్ఞాన శాస్త్ర విద్యను వృద్ధి చెందించుట
2. సృజనాత్మక అభివృద్ధి
3. శాస్త్రీయ స్వభావాన్ని అలవరచుట
4. వాస్తవాల వెలికితీత

**141. "పాఠశాల పాఠ్య ప్రణాళిక సంకుచితంగా రూపొందించబడింది" అని ఎత్తి చూపినది**
1. NPE 1986
2. ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ
3. కొఠారి కమిషన్
4. సెకండరీ విద్యా కమిషన్ (మొదలియార్ కమిషన్)

**142. ప్రజాస్వామ్య సమాజములో సమర్థవంతముగా జీవించ దానికి కొన్ని ప్రవర్తనా సామర్థ్యాలు తప్పనిసరి. వీటిని పెంపొందించే అభ్యసనానుభవాల సమూహము పేరు**
1. మూల పాఠ్య ప్రణాళిక
2. సిలబస్
3. సహపాఠ్య ప్రణాళిక కార్యక్రమాలు
4. పాఠ్య ప్రణాళిక

**143. పాఠ్యక్రమము, విద్యా ప్రణాళికలు వరుసగా**
1. సిద్ధాంత, ఆచరణ రూపాలు
2. విషయ, ఆచరణ ప్రధానమైనవి
3. ఆచరణ, సిద్ధాంత రూపాలు
4. సిద్ధాంత, విషయ ప్రధానమైనవి

**144. ఈ క్రిందివానిలో ఏ రకమైన విషయ అమరిక విధానంలో "తెలిసిన దాని నుండి తెలియని దానికి" అనే సూత్రము ఇమిడి ఉన్నది**
1. ఏకకేంద్ర పద్ధతి 2. అంశ పద్ధతి
3. కాల పరిజ్ఞానపద్ధతి 4. సమస్యా పద్ధతి

**145. సాంఘీకపరమైన అంశాలను, ప్రాకృతికపరమైన అంశాలను కలిపి పరిసరాల అధ్యయనాలను ఒకే విషయంగా రూపొందించుటకు తోడ్పడు ఉపగమము.**
1. ఏకకేంద్ర ఉపగమము 2. వర్తులాకార ఉపగమము
3. అంశ ఉపగమము 4. సమైక్యతా ఉపగమము

**146. విషయ సంపూర్ణ సమైక్యత కు ప్రాధాన్యత ఇచ్చే ఉపగమము**
1. సమ్మిశ్రణ ఉపగమము 2. కాలక్రమ ఉపగమము
3. ఏకకేంద్ర ఉపగమము 4. వర్తులాకార ఉపగమము

**147. వ్యతిరేక దిశాక్రమంలో కరికులమ్‌ను అమర్చుటకు ఉపయోగించు ఉపగమము**
1. కాలక్రమానుగత ఉపగమము
2. తిరోగమన ఉపగమము
3. యూనిట్ ఉపగమము
4. ఏక కేంద్ర ఉపగమము

**148. 1986 జాతీయ విద్యా ప్రణాళికలోని ప్రధాన కరికులమ్ లో లేని అంశం**
1. మానవ హక్కుల పరిరక్షణ
2. సాంఘిక అవరోధకాలను తొలగించుట
3. పర్యావరణ పరిరక్షణ
4. చిన్న కుటుంబ భావన

**149. జాతీయ స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించే సంస్థలు**
1. ఎస్.సి.ఇ.ఆర్.టి.ల సమన్వయంతో ఎన్.సి.ఇ.ఆర్.టి.
2. రాష్ట్ర ప్రభుత్వము మరియు ఎన్.సి.ఇ.ఆర్.టి.
3. కేంద్ర ప్రభుత్వము మరియు ఎస్.సి.ఇ.ఆర్.టి.
4. కేంద్ర ప్రభుత్వము మరియు ఎన్.సి.ఇ.ఆర్.టి.

**150. చతుర్విధ ప్రక్రియలలో వేగం, ఖచ్చితత్వంను పెంపొందించునది**
1. పాఠ్య పుస్తకం 2. క్వశ్చన్ బ్యాంక్
3. స్వయం అభ్యసన దీపిక 4. ఉపాధ్యాయ కరదీపిక

**151. క్రింది వాటిలో విద్యార్థుల వయస్సుకు తగినట్లుగా ఎంపిక చేయవలసింది**
1. లక్ష్యాలు 2. విద్యా ప్రణాళిక
3. కృత్యాలు 4. పైవన్నీ

**152. పాఠ్య ప్రణాళిక వ్యవస్థీకరణలో తరగతి పెరిగిన కొద్దీ విషయానికి సంబంధించిన వలయం, విద్యార్థిపొందే జ్ఞానం ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉంటుంది. ఈ పద్ధతి పేరు**
1. అంశాల పద్ధతి 2. ఏకకేంద్రక పద్ధతి
3. తార్కిక క్రమ పద్ధతి 4. చారిత్రక క్రమ పద్ధతి

**153. నిర్దిష్టమైన పాఠ్య విషయాలను ఎన్నుకొని వాటిలోని మౌళిక విషయాలను పై తరగతులలోనూ చెప్పే విధానంలో తయారు చేయబడిన పాఠ్య ప్రణాళికా పద్ధతి**
1. అంశాల పద్ధతి 2. యూనిట్ పద్ధతి
3. భావన పద్ధతి 4. ఏకకేంద్ర పద్ధతి

**154. వృత్తిపరమైన కార్యక్రమాలు మరియు జాతీయ కార్యక్రమాలు నిర్వహించడం ఈ విద్యా ప్రణాళిక నిర్వహణ సూత్రము**
1. విషయ కఠినతా సూత్రం
2. వైయుక్తిక భేదములను అనుసరించుట
3. వ్యాసక్తి సూత్రం
4. ఉన్ముఖీకరణ సూత్రం

**155. పిల్లవాని అవసరాలు, ఆసక్తులు దృష్టిలో పెట్టుకొని విద్యాప్రణాళికను నిర్వహించు విధానము**
1. మనోవైజ్ఞానిక విధానము 2. యూనిట్ విధానము
3. శీర్షిక విధానము 4. ఏకకేంద్ర విధానము

**156. "కరికులం" అనే పదం ఈ క్రింది భాషకు చెందినది.**
1. అరబిక్ 2. లాటిన్
3. గ్రీకు 4. ఆంగ్లం

**157. విద్యా ప్రణాళికలో శీర్షికా పద్ధతి యొక్క ముఖ్య ప్రయోజనం**
1. అనేక శీర్షికలు విద్యా ప్రణాళికలో చేర్చే అవకాశం ఉంది
2. విద్యార్థి మానసిక స్థితికి అనువుగా ఉంటుంది.
3. ఆవర్తన, పునశ్చరనలకు ఎక్కువ అవకాశం ఉంటుంది.
4. తార్కిక విధానక్రమములో బోధన జరుగదు.

**158. రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రం 2011 ను రూపొందించడానికి తయారు చేసిన ఆధార పత్రాలెన్ని**
1. 21 2. 18
3. 12 4. 15

**159. జాతీయ విద్యా విధానం1986 లో సూచించబడిన 10 మౌళిక అంశాలలో ఒకటి కానిది**
1. రాజ్యాంగ బాధ్యతలు, విధులు
2. సమానత్వం భావన
3. పరిసరాల పరిరక్షణ
4. సాంఘిక అడ్డంకుల పెంపు

**160. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుత 6 నుండి 8 తరగతుల సాంఘీక శాస్త్ర పాఠ్య పుస్తకాలు ఈ ఉపగమము పై దృష్టి కేంద్రీకరించి రూపొందించబడినవి.**
1. విషయ సంబంధ ఉపగమం
2. సహ సంబంధం ఉపగమం
3. ఉదావర్త ఉపగమం
4. సమైక్య ఉపగమం

**161. సామాజిక పరివర్తనలో ఇది ఒక సాంకేతిక కారకము**
1. ప్రణాళికల తయారీ మరియు అమలు
2. సామాజిక కట్టుబాట్లు / ఆచారాలు మరియు సంప్రదాయాలలో మార్పు
3. జనాభా విస్పోటనము
4. రవాణా మరియు భావ ప్రసార వ్యవస్థలలో అభివృద్ధి

**162. 1. లౌకిక వాదం 2. సాంఘిక సమానత్వం**
**3. లైంగిక సమానత్వం**
**NPE సూచించిన 10 మౌళికాంశాలలో ఉన్నవి**
1. 1, 2 2. 2, 3
3. 1, 3 4. 1, 2, 3

**163. పాఠ్య ప్రణాళికలోని ఈ అంశం 'ఎందుకు బోధిస్తున్నాం' అనే విషయానికి ప్రాధాన్యతనిస్తుంది.**
1. లక్ష్యాలు 2. అభ్యసనానుభవాలు
3. బోధనాభ్యసన సామగ్రి 4. బోధనా వ్యూహాలు

**164. విద్యా ప్రణాళికకు నాల్గు ఆధారాలు ముఖ్యమైనవి. అందు తత్వశాస్త్రం, చరిత్ర, సామాజిక శాస్త్రం మూడు ఆధారాలైన నాల్గవ ఆధారం**
1.సాంఘిక శాస్త్రం 2. వైజ్ఞానిక శాస్త్రం
3. మనోవైజ్ఞానిక శాస్త్రం 4. తర్కశాస్త్రం

**165. పూర్తిగా నియోజనాలపై ఆధారపడిన గణిత విద్యా ప్రణాళికా పథకం**
1. శీర్షిక పథకం 2. సర్పిల పథకం
3. డాల్టన్ పథకం 4. ప్రాజెక్టు పథకం

**166. పాఠ్యాంశము ఒకే యూనిట్ అనే భావన పై ఆధారపడిన పద్ధతి.**
1. మనో వైజ్ఞానిక పద్ధతి 2. శీర్షిక పద్ధతి
3. ఏకకేంద్ర పద్ధతి 4. సర్పిల పద్ధతి

**167. వాస్తవ సంఖ్యలను గురించి పూర్తిగా 7వ తరగతిలోనే విద్యార్థులకు తెలియజేసి, 8, 9, 10 తరగతులలో వీటిని గురించి ఎటువంటి బోధన చేయకున్నచో ఆ విద్యా ప్రణాళిక ఏర్పాటు పద్ధతి**
1. ఏకకేంద్ర పద్ధతి
2. సర్పిల పద్ధతి
3. శీర్షిక పద్ధతి
4. మనోవైజ్ఞానిక తార్కికపద్ధతి

**168. విద్యా ప్రణాళిక నిర్మాణంలో సర్పిల పద్ధతి యొక్క ముఖ్య దోషం**
1. శీర్షికల అమరిక కష్టసాధ్యమైన పని
2. విద్యార్థుల స్థాయికి తగిన విధంగా బోధన చేయడం కష్టం
3. ఒక అంశాన్ని పూర్తిగా నేర్చుకున్నామన్న తృప్తి విద్యార్థికి ఏ తరగతిలోనూ కలుగదు.
4. శీర్షికలు పునరావృతం కావడం వల్ల విద్యార్థికి విసుగు పుట్టవచ్చు.

**169. సులభం నుంచి కఠినానికి (Simple to Complex) సూత్రం ఆధారంగా విద్యా ప్రణాళిక నిర్మాణం ఈ పద్ధతిని సూచిస్తుంది.**
1. సర్పిల పద్ధతి 2. ఏకకేంద్ర పద్ధతి
3. మనోవైజ్ఞానిక పద్ధతి 4. శీర్షిక పద్ధతి

**170. పాఠ్య ప్రణాళికలో 'పునర్విమర్శ' అను సోపానము ఈ క్రింది కృత్యాలకు చేరుతుంది**
1. ప్రదర్శనా కృత్యాలు 2. సమ్మిళిత కృత్యము
3. ప్రారంభ కృత్యాలు 4. అభివృద్ధి కృత్యాలు

**171. పాఠ్య ప్రణాళికలో పునర్విమర్శ (Recapitulation) యొక్క ముఖ్య ఉద్దేశ్యము**
1. పాఠ్య బోధనా లక్ష్యాలను ఎంతవరకు సాధించినది తెలిసి కొనుట
2. విద్యార్థుల ప్రగతిని అంచనా వేయుట
3. విద్యార్థుల అభ్యసనా అనుభవాలను తెలిసికొనుట
4. మూల్యాంకనము చేసికొనుట

**172.** కరికులం వ్యవస్థాపనలో 'మన భూమి పుట్టుక మరియు పరిణామము' అనే శీర్షిక 'భూమి పై జీవనము' అను శీర్షిక కంటే ముందు అమర్చబడినది. ఈ ఉపగమం కరికులం వ్యవస్థాపనలోని ఈ కోవకు చెందినది
1. శీర్షిక ఉపగమము
2. ఉదావర్త ఉపగమము
3. కాలక్రమము మరియు క్రమానుగత ఉపగమము
4. యూనిట్ ఉపగమము

**173.** తెలంగాణ/A.P రాష్ట్రంలో సెకండరి స్థాయి గణిత విద్యా ప్రణాళికలో అవలంబించిన పద్ధతి
1. శీర్షిక 2. ఏకకేంద్ర
3. సర్పిల 4. ఏకకేంద్ర మరియు సర్పిల

**174.** కఠిన స్థాయి ఆధారంగా ప్రాథమిక పాఠశాల స్థాయిలో అతి తక్కువ కఠిన స్థాయి గల సాధారణీకరణాలతో ఆరంభించి, క్రమేణా మాధ్యమిక, ఉన్నత పాఠశాల స్థాయి వరకు కఠిన స్థాయి ఎక్కువగు అభ్యసనా విషయాల పరిధి విస్తరించే రీతిలో సాంఘీక శాస్త్ర విద్యా ప్రణాళిక వ్యవస్థీకరించే పద్ధతి?
1. కేంద్రీకృత ఉపగమం 2. అంశ ఉపగమం
3. యూనిట్ ఉపగమం 4. సమస్యా ఉపగమం

**175.** ఇది విద్యా ప్రణాళిక నిర్మాణం యొక్క సూత్రం / నియమం కాదు.
1. సామ్యత నియమం
2. కృత్య నియమం
3. సృజనాత్మక నియమం
4. ఉపాధ్యాయ కేంద్రీకృత నియమం

**176.** విషయ ప్రణాళికకు చెందని లక్షణం
1. సంక్షిప్తం 2. విద్యార్థి కేంద్రితం
3. ఆచరణ పరమైనది 4. జ్ఞానాభివృద్ధికి తోడ్పడును

**177.** ప్రాథమిక స్థాయిలో పర్యావరణ విద్య ప్రవేశ పెట్టడంలో గల ఉద్దేశ్యం, విద్యార్థిని విచక్షణాయుతమైన వినియోగ దారునిగా తీర్చిదిద్దడం, దీనిలో ఇమిడి ఉన్న సూత్రము.
1. కృత్య కేంద్రీకృత సూత్రము
2. స్థితి స్థాపకత సూత్రము
3. పరిరక్షణ సూత్రము
4. శిశు కేంద్రీకృత సూత్రము

**178.** విషయ ప్రణాళిక తయారీలో దృష్టిలో ఉంచుకొనవలసిన అంశాలు
1. సామాజిక అవసరాలు, దృక్పథాలు
2. సాంఘిక పద్ధతులు, దృక్పథాలు
3. రాజకీయ అవసరాలు, దృక్పథాలు
4. వ్యక్తిగల అవసరాలు, దృక్పథాలు

**179.** ఈ అంశము పాఠ్య ప్రణాళికను ప్రభావితం చేయదు?
1. తల్లిదండ్రుల నిర్ణయాలు
2. పరిపాలన - పర్యవేక్షణ
3. పరీక్షలు - మూల్యాంకనము
4. మార్గదర్శకత్వము

**180.** ఐక్య రాజ్య సమితి పిల్లల నిధి (యునిసెఫ్) వారు సామర్థ్యా ధార విద్యా ప్రణాళిక నవీకరణ కార్యక్రమంలో పరిసరాల విజ్ఞానం-1కి సంబంధించి సూచించిన సామర్థ్యాల సంఖ్య?
1. 10 2. 16 3. 12 4. 15

**181.** 1986 లో వెలువడిన జాతీయ విద్యావిధానంలో శాస్త్ర పాఠ్య ప్రణాళికకు సంబంధించిన అంశాలు?
1. శాస్త్రీయ వైఖరి, జాతీయ సమైక్యత, పర్యావరణ జాగృతి
2. పర్యావరణ పరిరక్షణ, పరిమిత కుటుంబ భావన, శాస్త్రీయ వైఖరి
3. పరిమిత కుటుంబ భావన, కౌమార విద్య, శాస్త్రీయ వైఖరి
4. పర్యావరణ పరిరక్షణ, పరిమిత కుటుంబ భావన, కౌమార విద్య

**182.** పరస్పర సంబంధం ఉన్న ఒక సుదీర్ఘమయిన విషయం
1. కరికులమ్ 2. పాఠ్య ప్రణాళిక
3. యూనిట్ 4. టాపిక్

**183.** బేసిక్ విద్యకు, పని విద్యకు ప్రధాన స్థానం ఇవ్వాలని సూచించినది?
1. ఉన్నత విద్యా కమిషన్
2. ఈశ్వరీబాయి పటేల్ కమిటీ
3. జాతీయ విద్యా విధానం
4. కొఠారి కమిషన్

**184.** పాఠశాలలో నిర్ధారించిన లక్ష్యాలనూ, ఉద్దేశాలనూ రూపు దిద్దేటట్లు చేయడానికి ఒక కళాకారుడిలాగ ఉపాధ్యాయుడు ఉపయోగించే సాధనమే 'కరికులమ్' అని తెలిపిన వారు?
1. బ్లూమ్స్ 2. బ్రూనర్
3. కార్ల్‌పియర్‌సన్ 4. కన్నింగ్ హోమ్

**185.** "విజ్ఞాన విస్ఫోటనము వలన అనూహ్యముగా వచ్చిన కొత్త పరిణామాలకు కరిక్యులమ్ అనుగుణంగా ఉండాలి" అని సూచించిన వారు.
1. సెకండరీ విద్యా కమిషన్
2. కొఠారి కమిషన్
3. ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిటీ
4. జాతీయ విద్యా విధానం - 1986

**186.** పాఠశాల తన విద్యాలక్ష్యాలను సాధించటానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక దీనిని చెప్పినవారు.
1. కన్నింగ్ హామ్ 2. శామ్యూల్
3. క్రో మరియు క్రో 4. ఆల్బర్ట్ మరియు ఆల్బర్ట్

**187. మనదేశ సంస్కృతి, సాంప్రదాయాలను భద్రపరచి ముందు తరాలకు అందించే పాఠ్యప్రణాళిక సూత్రము**

1. సమైఖ్యతా - సూత్రము
2. కలుపబడి ఉండూ సూత్రము
3. <u>పరిరక్షణ సూత్రము</u>
4. ఉపయోగితా సూత్రము

**188. గణిత విద్యా ప్రణాళిక ఏర్పాటులో ఏకకేంద్ర పద్ధతి యొక్క ప్రయోజనం ?**

1. జ్ఞానార్జనలో తార్కిక క్రమం ఉంటుంది.
2. ఒక తరగతిలో నేర్చుకొన్న విషయంపై తరగతిలో నేర్చుకోబోయే దానికి ప్రేరణగా ఉంటుంది
3. ఏదైనా విషయాన్ని గూర్చి ఒక తరగతిలోనే సంపూర్ణ జ్ఞానాన్ని పొందుతారు.
4. <u>విద్యార్థులలో తార్కిక ఆలోచనలు, హేతువాదం అభివృద్ధి చెందుతాయి.</u>

**189. "పాఠ్య ప్రణాళికను విద్యార్థులు అవసరాలకు తగినట్లుగా రూపొందించుకొనే స్వేచ్ఛా పాఠశాలలకు ఉండాలి" అని చెప్పిన వారు?**

1. సెకండరీ ఎడ్యుకేషన్ కమీటి
2. <u>కొఠారి కమీషన్</u>
3. పటేల్ కమీటి
4. తారాదేవి రిపోర్టు

**190. విద్యా ప్రణాళిక అంటే**

1. ఒక సబ్జెక్టులో తయారుచేసే ప్రణాళిక
2. పాఠశాల తన అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేసే సాంవత్సరిక ప్రణాళిక
3. <u>విద్యార్థులకు పాఠశాల ఏర్పాటు చేసే అనుభవాల సౌకర్యం</u>
4. ఉపాధ్యాయుడు తరగతిలో బోధించడానికి ఏర్పాటు చేసుకొన్న ప్రణాళిక

**191. చరిత్రను యుగాల వారీగా బోధించుటకు తోడ్పడు ఉప గమనము**

1. అంశరీతి
2. <u>కాలక్రమరీతి</u>
3. ఏకకేంద్రరీతి
4. ఉదావర్తరీతి

**192. పరిసరాల విజ్ఞానంలోని చారిత్రక కట్టడాలు అనే పాఠంలో ఇమిడి ఉన్న మౌళిక అంశం**

1. రాజ్యాంగ హక్కులు
2. స్త్రీ. పురుష సమానత్వం
3. సమానత్వం, ప్రజాస్వామ్యం, సాంప్రదాయం
4. <u>భారతీయ సంస్కృతి సంప్రదాయం</u>

**193. ఒకే అంశాన్ని ప్రాథమిక మాధ్యమిక ఉన్నత స్థాయిలలో క్రమంగా నేర్చుకునే విధానం**

1. అంశముల వారీ విధానం
2. <u>ఏకకేంద్ర విధానం</u>
3. యూనిట్ విధానం
4. విషయ విధానం

**194. అబ్బాయిలకు, అమ్మాయిలకు గ్రామీణ పట్టణ ప్రాంత విద్యార్థులకు వేరువేరుగా పాఠ్యప్రణాళిక ఉండాలని తెలిపే భౌతికశాస్త్ర పాఠ్య ప్రణాళిక నిర్మాణ సూత్రం.**

1. <u>విద్యార్థి కేంద్రికృత సూత్రం</u>
2. ముందు చూపుగల సూత్రం
3. నమ్యతా వైవిధ్యతా సూత్రం
4. సర్వాంగీణ వికాస సూత్రం

**195. విద్యార్థుల వివిధ అవసరాలు సామర్థ్యాలు, ప్రజ్ఞలకు అనుగుణంగా ఉండేటట్లు పాఠ్యప్రణాళిక ఉండవలెన్నది ఈ క్రింది సూత్రానికి సంబంధించినది**

1. కలపబడి ఉండే సూత్రం
2. సమైఖ్యతా సూత్రము
3. ఉపయోగితా సూత్రము
4. <u>నమ్యతా,వైవిధ్యతా సూత్రము</u>

**196. మన ప్రస్తుత విద్యా ప్రణాళికలోని ఒక లోపము**

1. వ్యాసక్తులు ఎక్కువ
2. చాలా విశాలమైనది
3. నైపుణ్యమునకు ప్రాధాన్యత ఎక్కువ
4. <u>పరీక్ష ప్రాబల్యము ఎక్కువ</u>

**197. వస్తువుల సేకరించడం, సైన్స్ క్లబ్ కార్యక్రమాలలో పాల్గొనడం వంటి కృత్యాలలో విద్యార్థులు పాల్గొనేలా అవకాశాన్ని కల్పించే భౌతికశాస్త్ర ప్రణాళికా సూత్రము**

1. ఉపయోగిత సూత్రము
2. సమైఖ్యతా సూత్రము
3. విద్యార్థి కేంద్రీకృత సూత్రము
4. <u>విరామసమయ సద్వినియోగ సూత్రము</u>

**198. నిర్ధిష్టమైన పాఠ్య విషయాలు ఎన్నుకొని వాటిలోని మౌళిక విషయాలను క్రింది తరగతులలోనూ క్లిష్టమైన విషయాలను పై తరగతులలోనూ చెప్పే విదానంలో తయారు చేయబడిన పాఠ్యప్రణాళిక పద్ధతి**

1. అంశాల పద్ధతి
2. యూనిట్ పద్ధతి
3. భావన పద్ధతి
4. <u>ఏకకేంద్ర పద్ధతి</u>

**199. ఈ పద్ధతిలో ఒక విషయాన్ని తీసుకొని ప్రారంభదశలో దాన్ని సూక్ష్మంగా అందిస్తారు. తరువాత సంవత్సరంలో అదే విషయానికి సంబంధించిన ఎక్కువ జ్ఞానాన్ని అందిస్తారు. ఆ తరువాతి సంవత్సరంలో ఇంకా విస్తృతమై జ్ఞానాన్ని అందిస్తారు. ఈ పద్ధతిని ఇలా అంటారు.**

1. మైక్రోటీచింగ్ పద్ధతి
2. టాపిక్ పద్ధతి
3. తార్కిక క్రమ పద్ధతి
4. <u>ఏకకేంద్రక పద్ధతి</u>

**200. పాఠ్య ప్రణాళికలోని అంశాల అమలుకు బాధ్యత వహించాల్సిన వ్యక్తి?**

1. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు
2. <u>తరగతి ఉపాధ్యాయుడు</u>
3. జిల్లా విద్యాశాఖాధికారి.
4. పాఠశాల పర్యవేక్షణాధికారి.

**201. కరికులమ్ రూపొందించడంలో శీర్శకా పద్ధతిలోని ఒక దోషం**

1. శీర్షికలోని భాగం అతి పెద్దదిగా చేయడం
2. <u>అవసరమైన స్థాయికి మించిన అంశాలు చేర్చడం</u>
3. చదివిన అంశాలే మళ్ళీమళ్ళీ చదివేటట్లు చేయడం
4. ఒకే శీర్షికను విభాగాలుగా చేయడం

**202. రాష్ట్రాల విద్యాప్రణాళికలు, ఒకే విధమైన ప్రమాణాలు సాధించడానికి జాతీయ స్థాయిలో సూచించిన విద్యా ప్రణాళిక**

1. <u>మౌళిక విద్యా ప్రణాళిక</u> 2. కనీస అభ్యసన ప్రణాళిక
3. గరిష్ట విద్యా ప్రణాళిక 4. విశిష్ట విద్యాప్రణాళిక

**203. విద్యా ప్రణాళిక అనగా**

1. విద్యా సంస్థలో జరిగే కార్యక్రమాల సమూహం
2. <u>విద్యా సంస్థ బయట జరిగే కార్యక్రమాల సమూహం</u>
3. విద్యాసంస్థ లోపల, బయట జరిగే కార్యక్రమాలు సమూహం
4. తరగతి గదిలో జరిగే కార్యక్రమాల సమూహం

**204. ఈ క్రింది వానిలో సహపాఠ్య కార్యక్రమాలకు చెందనిది.**

1. బోధనాంతర్గత జట్టు కృత్యాలు
2. అవధాన ప్రక్రియలు
3. వివిధ కవుల జయంతులు
4. <u>పర్యవేక్షణాత్మక అధ్యయనం చేయించినపుడు</u>

**205. జాతీయ విద్యా విధానమునకు సంబంధించిన ఒక మౌళిక అంశము ....**

1. <u>భౌతిక సదుపాయములు కల్పించుట</u>
2. ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమము
3. నిరంతర సమగ్ర మూల్యాంకనము
4. మండల వనరుల (సెంటరు) కేంద్రము

**206. పునరుక్తి అనే లోపం కలిగిన విద్యా ప్రణాళిక ఏర్పాటు పద్ధతి**

1. శీర్షిక 2. <u>ఏకకేంద్ర</u>
3. సర్పిల 4. సమైఖ్య

**207. Who simplified and approved the three language formula ?**

1. N.P.E -1986
2. <u>The Chief Ministe's Conference</u>
3. NPERC -1986 4. CABE - 1920

# TASK-2

## పాఠ్య పుస్తకం

**1. సాంఘికశాస్త్రంలోని 'హక్కులు-అభివృద్ధి జమిందారీ వ్యవస్థ రద్దు' అను పాఠ్యాంశాలు ఈ ఇతివృత్తము Theme ఆధారంగా రూపొందించబడినవి**

1. ఉత్పత్తి, వినిమయం, జీవనాధారం
2. <u>సామాజిక వ్యవస్థీకరణ - అసమానతలు</u>
3. రాజకీయ వ్యవస్థలు - పరిపాలన
4. సంస్కృతి - సమాచారం

**2. హంటర్స్ స్కోర్ కార్డు ఆధారంగా గణిత పాఠ్యపుస్తకాన్ని మదింపు చేయునపుడు, క్రింది వానిలో తక్కువ పాయింట్లు కేటాయించబడిన ప్రమాణము**

1. <u>పుస్తక రూపం మరియు వెల</u>
2. మనోవైజ్ఞానికశాస్త్ర ఆధారాలకు
3. విషయానికి
4. పుస్తకంలో ఇచ్చిన అభ్యాసాలు

**3. హంటర్స్ స్కోర్ కార్డు నుపయోగించి గణిత పాఠ్యపుస్తకమును మదింపు చేయునపుడు అత్యధిక పాయింట్లు కేటాయించ బడిన ప్రమాణము**

1. భాషాశైలికి
2. విషయానికి
3. <u>మనోవిజ్ఞానశాస్త్ర ఆధారంనకు</u>
4. పుస్తకం యొక్క భౌతికరూపము మరియు ధర

**4. ఉత్తమ పాఠ్యపుస్తక లక్షణాలలో ఇది యొకటి**

